# దొంగ

## వీరభద్రరావ్ పమ్మి

నాగరాజు వైజాగ్ నుండి ఉ రం రాశాడు.

"మిత్రమా! రేపుపదో తేదీ ,నేను, నా శ్రీమతి, చెల్లెలు లీవ్ ట్రావెల్ కన్సెష మీద హైద్రాబాదు వస్తున్నాం. నాకు ఆ నగరం సూర్యుడు ఎటు ఉదయిస్తాడో కూడా తెలియద కాబట్టి, దయుంచి ఆరోజు గోదావరి రైలుకి స్టేష రావడం, నగరపు నడి మధ్యలో ఉన్న ఓ హో ్లో మమ్మల్ని పడె య్యటం—నీ బాధ్యతలు. ప్లీజ్ ."ఇదీ సారాంశం.

"ఒరేయ్ రాజా! నువ్వు సకు టుంబగా ఇక్కడికి రావడం చాలా ఆనందంరా! పోతేదీన సికింద్రా బాద్ స్టేషన్లో నిన్ను కలుస్తాన నా శ్రీమతి పురిటి కని పుట్టింటి కెళ్ళింది(పది రో ల క్రితమేకొడుకు పుట్టాడు.) కాబట్టివేరే హోటలె సుకు? మీరుకూడా నాతో బాటే మారెండున్నర దుల్లో ఉండొచ్చు. వచ్చెయ్యండి– అని జాబురాసి పోస్టు చేసాను.

○ ○ ○

నాగరాజు, నేనూ కల్సి ఓ బెంచిమీదకూర్చుని థర్డ్‌ఫారం చదువుకున్నాం. డు మా తెలుగు మాష్టారికి మేనల్లుడు. మేష్టా మేనల్లుడు కాబట్టి వాణ్ని మేం మొదట్లో గౌరవం చూసే వాళ్ళం. ఆ కారణంచేత వాడు మామీ రోజు కొట్టేవాడు. వాడికి తెలుగు వ్యాకరణం బ గావచ్చు. అంచేత, పరవస్తుచిన్నయసూరి భాషా ష్టుల్ని చూసినట్టు మమ్మల్నిచూసే వాడు నాగర జు.

కొన్నాళ్ళ తర్వాత వాడి రించిమాకుకొత్తగా తెల్సిన విషయమేమంటే వాడు –క్లెప్టోమేనియాక్! అదొక మానసిక రుగ్మత, ని కొచ్చేవి, పనికి రానివి వస్తువులు దొంగతనం చెయ్యడం ఆ రోగ లక్షణం.

నా కాంపోజిషన్ పుస్త ఓసారిపోయింది. శ్రీను కంపాస్ బాక్సులోని రబ్బ ఓసారిపోయింది. ఇందిర కంపాస్ బాక్సులో ప ్సిలు చాలాసార్లు గల్లంతయ్యాయి. ఇలా చాలా రిగే సరికిదొంగను పట్టుకోవాలని నేను, శ్రీను ని యించు కున్నాం. ఎన్నో రకాలుగాఆలోచించి, క డికలు, తీసివేతలు వేసి దొంగ ఎవరై ఉంటారా– ని తీవ్రమైన పరి శోధన జరిపాం. అయినా దొ గ దొరకలేదు.

ఓ వారం పోయాక నాగర జు స్కూలు కి ఓ రబ్బరు తీసుకొచ్చాడు. దాని ఓమూలబ్లేడుతో కట్ చేసాడు. అదిచూసిన ను ఆరబ్బరు తన దేనని గుర్తు తెలియకుండా ఉండేందుకు నాగ రాజు బ్లేడుతో కోశాడని నా చెప్పాడు. ఆ సాయంత్రం ఇద్దరంకల్సిప్లేగ్రౌ ండులో నాగరాజుని నిలదీసి అడిగాం. తను తీ లేదని చెప్పాడు. తనని అనవసరంగా అనుమాని న్నా మన్నాడు. రకరకాలుగా ఆరబ్బర్ తనదేన వాదించాడు–

శ్రీను నేను ఓ కొత్తప్లాన్‌వేశా .

నాగరాజు రోజూ సాయం ప్రసాదంకోసం ంజనేయస్వామి గుడికి వెడు ంటాడు. ఓ రోజు సాయంత్రం వాడు లేని సమ ంచూసి నేనుశ్రీను తెలుగుమాష్టారింటి కెళ్ళాం. న సోషల్ పుస్తకం నాగరాజు దగ్గరుందని, దాని కోసం వచ్చానని మాష్టార్నడిగాను.

"వాడే ఇంట్లోలేడురా. వాడిపుస్తకాలపెట్టిలో ఉందేమోచూసుకో." అన్నారాయన.

వాడి పుస్తకాల పెట్టివెతికాం పోయిన కాంపో జిషన్ పుస్తకం వాడి పెట్టిలో కనబడింది. మాష్టారికిచెప్పిఆ పుస్తకం తీసుకుని వెళ్ళిపోయాం.

మర్నాడు నేను శ్రీను కల్సి నాగరాజుని స్కూల్లో బొగడచెట్టు మూలకి తీసి కెళ్ళి దేహశుద్ధి చేసాం.

అది జరిగేక నేను ఓ పెద్ద డెటెక్టివ్‌లా ఫీల వుతూ, నాగరాజుని సరిగా ప్రవర్తించ మని వార్నింగలిస్తూ ఉండే వాణ్ని.

తర్వాతసంవత్సరం తెలుగుమాష్టారికిట్రాన్స్ఫర్ కావడంతో నాగరాజూ వెళ్ళిపోయాడు.

వాడు మళ్ళీనాకు ఆరునెలల క్రితం బెజవాడ రైల్వేస్టేషన్లో కలిశాడు. నన్ను చూసిన వాడి మొ హంలో ఆనందం వెలిగిపోయింది చిన్నప్పుడు వాడి దొంగబుద్ధులు, మేం జరిపినపరిశోధనలు.... ఆనాటి కబుర్లు చెప్పుకుని హాయిగా నవ్వుకున్నాం

వాడు విశాఖ పట్నంలో హార్బర్‌లో ఉద్యో గం చేస్తున్నాడు. పెళ్ళికూడా అయింది.

"నువ్ ఇన్నాళ్ళ తర్వాత కనిపించినా నీకథల పుణ్యాన నీ పేరు చూస్తూనేఉన్నాంపత్రికల్లో మా చెల్లెలికి నీకథలంటే ఇష్టం. అది నీఅభిమాని నీ కథ చదవగానే నాకు చెప్తుంది." అన్నాడు నాగ రాజు.

మేం ఒకరి అడ్రసు మరొకరు తీసుకున్నాం.

○ ○ ○ ○

సికింద్రాబాద్ స్టేషన్లో వాళ్ళని రిసీవ్ చేసు కున్నాను. వాడు తన భార్య భార్గవిని పరిచయం చేశాడు. ఆమె చనువుగా, ఆదరంగా మాట్లా డింది. ఎప్పుడూ చిరునవ్వు ఆమెకో అలం కారం.

"నా చెల్లెలు మంజులత. నీ అభిమాని. ఎం. ఎ. ఎకనామిక్స్ చదువుతోంది." అని తన చెల్లెల్ని పరిచయం చేశాడు.

"నా అభిమాన రచయితను కల్సుకోవడం నాకెంతో ఆనందంగా వుంది" అందామె.

ఆమె అందంగా వుంది. వయసు తెచ్చిన అందం ఆమె అందానికి తోడైంది. ఉల్లాసంగా, ఉత్సాహంగా వుండటం ఆమె లక్షణంలా అని పించింది.

మంజులత స్టేషన్లోనే సాహితీ చర్చ మొద లెట్టింది. "ఇంటి కెళ్ళాక మాటాడొచ్చు ఆ బ్రీ కేస్ పట్టుకునినడు" అన్నాడు నాగరాజు.

అందరం టాక్సీలో చిక్కడపల్లిలోని మా ఇంటి కెళ్ళాం

ఇంటి కెళ్ళాక వున్న సౌకర్యాలన్నీ చూపించి

"ఒక్క విషయంలో సారీరా! అతి ఇం యింత రుచికరమైన భోజనం పెట్టేందుకు ఆడాళ్ళు లేదు." అన్నాను.

"భలేవాడివిరా – లాడ్జి బాధ తప్పించావ్. ఇన్ని పది రోజులు హోటల్లో భోం చేసి – సిటీ చూస్తాం."

వచ్చిన రోజు మధ్యాహ్నం నుంచే వాళ్ళు సిటీ చూడటం మొదలెట్టారు రోజూ వాళ్లు ఆ రోజు ఏం చూడాలో, ఎలా వెళ్ళాలో, ఏ బస్ ఎక్కాలో అక్కడికి దగ్గర్లో వున్న మంచి హోటలేదో వగైరా వాడి కన్నీ వివరించి చెప్పేవాణ్ని.


రాత్రి అందరం మా ఇంటి ముందు కుర్చీ లేసుకు కూర్చుని కబుర్లు చెప్పుకునే వాళ్ళం. నాగరాజు, భార్గవి తొమ్మిది కాగానే ఇంట్లో కెళ్ళి నిద్రపోతారు. మంజులత మాత్రం నాతో కథల గురించి, కవిత్వం గురించి, నవలల గురించి చర్చిస్తూ రాత్రి పదకొండు దాకా వుండేది.

ఓ రోజు సాయంత్రం ఆమెను మలక్ పేట తీసికెళ్ళి ఆదివిష్ణుకి పరిచయం చేశాను. అతని సగటు మనిషి గురించి ఆమె మాట్లాడుతుంటే అతని ముఖం ఆనందంతో నిండి పోయింది.

మరో రోజు యండమూరి వీరేంద్రనాథ్‌కి పరి చయం చేశాను. అతని ఋషి నవల గురించి ఆమె విమర్శనాత్మకంగా మాట్లాడింది. అతను సంకోచ పడి సరదాగా మాట్లాడాడు.

మంజులతతోనాకు రోజూ మంచి కాలక్షేపం అవుతోంది. ఆ రోజు వరకు అంతా సవ్యంగానే ఉంది. కాని ఆ రోజునే అపసవ్యం జరిగింది.

ఆ రోజు ఉదయమే వాళ్ళుముగ్గురు సాలార్ జంగ్ మ్యూజియం చూడ్డానికి వెళ్ళారు. నాకో కాపల్సివచ్చి అల్మైరా తీసాను.



గుండెఝల్లుమంది.

మళ్ళీ వెతికాను. మళ్ళీ చూసాను, మళ్ళీ మళ్ళీ..

లాకర్‌లో ఉండాల్సిన బంగారపుగొలుసు లేదు. లాకర్‌లోని వస్తువులన్నీ బయటికి తీసి చూసాను. గొలుసు తప్ప అన్నీ వున్నాయి. మిగతా వన్నీ విలువ లేనివి.

లాకర్ తాళం అల్మైరాలో ఉంచడం. అల్మైరాకి తాళం వెయ్యక పోడం నా అలవాటు.

నోట్లో తడారిపోయింది. కొడుకుపుట్టాడన్న సంబరంతో బారసాలనాటికి తీసికెళ్ళాలని నేను దాచుకున్న డబ్బుకి తోడుగా ప్రావిడెంట్ ఫండ్ నుంచి కొంత అప్పుచేసి బాబిగాడికి చేయించిన బంగారు గొలుసు... హుష్‌కాకి అయిపోయింది.

రెండువేలరూపాయలకుపైగా...మటుమాయం

వెంటనే నాకు నాగరాజు మనసులోమెదిలాడు ఇది వాడిపనే అయ్యుంటాలి.

వాడికా మానసిక రుగ్మత పోలేదన్నమాట. కాంపోజిషన్ పుస్తకాలు, రబ్బర్లు, పెన్సిళ్ళు రూపాయికాయితాలు, బతాసీలు....నా గొలుసుదాకా...

మానసిక రుగ్మతలున్నవాళ్ళమీదనాకుజాలి.... కానినాగరాజు మీదలేదు. మానసిక రుగ్మతేమిటి? గాడిదగుడ్డు.

దొంగవెధవ..

నాకు వాడిమీద కోపం వచ్చింది. అంతకు మించి అసహ్యం కూడా వేసింది. చిన్ననాటి మిత్రుడు కదాని ఇంట్లోచోటిచ్చాను? దెబ్బకొట్టాడు. తట్టుకోలేని దెబ్బ....

వాడు తప్ప ఇంకెవరికీ తీసే అవకాశం లేదు. నాభార్య పుట్టింటికి కెళ్ళినప్పట్నుంచి పనిమనిషి రావడం మానేసింది. భార్గవి, మంజులత తియ్యరని నాకు అనిపిస్తోంది.

అబ్బే!—ఇంకెవరూ తీసి ఉండరు...నాగరాజుగాడే...వెధవ ఆప్యాయత చూపిస్తాడు....గొలుసు లేని బోసిమెడతో బాబిగాడు. "మనకన్నాకి ఏం తెచ్చారు" అనే చూపులతో నాభార్య.

ఆరోజంతా ఆలోచిస్తూనే ఉన్నాను. ఆఫీసులో పన్జెయ్యబుద్ధికాలేదు. ఆలోచించినకొద్దీ వాడిమీద కోపం కక్ష పెరిగిపోతున్నాయి వాడిమీద నమ్మకముంచినందుకు ద్రోహం చేసాడు.

నమ్మకాన్ని అమ్ముచెయ్యడంకన్నా గొప్ప తప్పిదం నాదృష్టిలో మరొకటిలేదు. అంత తప్పు నాగరాజు చేసేడు.

ఇన్నాళ్ళ నా కష్టార్జితం, పుట్టిన కొడుకుకోసం చేయించిన గొలుసురూపంలో మాయమైపోయింది.

కక్ష....

ఎలాతీర్చుకోవాలి?

అడిగితే తియ్యలేదంటాడు — అడిగి అభాసు కావడం అవివేకం.

వాడి పెట్టెలో డబ్బు కొట్టేస్తే —

"నువ్వే తీసావంటాడు?"— లేదా తిరిగి వెళ్ళడానికి అప్పు అడుగుతాడు.

ఇదీ బాగాలేదు.

ఏం చెయ్యాలి ?

రాత్రి పొద్దుపోయాక ఇంటికి తిరిగి వచ్చాను. తలుపు కొట్టాను. మంజులత వచ్చి తలుపుతీసింది. ఆమెను చూడగానే అంత వరకు పొగ మంచులా వున్న ఆలోచనకి ఓ రూపం వచ్చింది.

ఆమె కేసి చూశాను.

అంత వరకు నా కామెలో నేనన్నా, నా రచనలన్నా అభిమానం ఒకటే కనిపించింది.

ఇప్పుడలా లేదు.

ఆమెలో ఏవో అందాలు, ఒంపుసొంపులు, ఎత్తు పల్లాలు.... ఆమె సొగసు నన్నుకవ్విస్తోంది

"ఇంత లేటయ్యిందేం?—" మంజులత అడిగించి.

అంత వరకు ఆమెనే చూస్తున్నానన్న విషయం జ్ఞాపకమొచ్చింది - తేరుకొని మామూలు ప్రపంచంలో పడ్డాను.

"ఓ స్నేహితుడింటికి భోజనానికి వెళ్లాను."

నేనెంత నవ్వుతూ మాట్లాడానికి ప్రయత్నించినా ఆమె నా మూడ్స్ కనిపెట్టినట్టుంది.

ఏం మాట్లాడకుండా వెళ్ళి పడుకుంది. నేనూ బట్టలు మార్చుకుని వెళ్ళిపడుకున్నాను. నిద్ర పట్టడంలేదు. అదే ఆలోచన.

నాగరాజు గాణ్ణి దెబ్బ కొట్టాలి.... .... వాడు పాములాంటి వాడు. కరిచాడు. కరిచిన పాముని కొట్టాలి. ఒదల కూడదు—

కాని అసలేమీ జరగనట్టే ప్రవర్తించాలి-అంతా గుంభనంగా జరిగి పోవాలి.

ఓ నిర్ణయానికి వచ్చేక నిద్ర పట్టింది.

మర్నాడుదయం నాగరాజు మొహం చూడ్డానికే జుగుప్స కలిగింది. వాడు మాత్రం ఏమీ జరగనట్టే మామూలుగా ప్రవర్తిస్తున్నాడు. నేనూ అలాగే ప్రవర్తించడం మొదలెట్టాను.

మంజులతను మరీమరీ చూడాలనిపిస్తోంది.

ఆ రాత్రి మళ్ళీ పదకొండు గంటల దాకా కబుర్లు చెప్పుకున్నాం. కథలు. కవిత్వం. నవలలు జీవితం... ....

మాటల్లో ఆమె మనసును ఆకర్షించడం మొదలెట్టాను. ఆమెకు నా మీద రచయితగా, వ్యక్తిగా అభిమానం వుంది. ఆప్యాయత, ఇష్టం వుంది. వాటిని నా ప్లాన్‌కి సరిపడేటట్టు మార్చుకోవాలి.

అన్నిటికి మించి ఆమెలో యవ్వనం వుంది. దాన్ని కవ్వించాలి.

ఆ రాత్రి కబుర్లు చెప్పుకోవడం పూర్తయి ఇరిటిలోకి వెళ్ళే ముందు ఆమె చేతి మీద చిన్నగా ముద్దు పెట్టుకున్నాను.

ఆమె సన్నగా నవ్వింది.

మర్నాడు ఇంకాస్త ధైర్యం చేసాను. ఆమె నా కోర్కెను యీజీగానే అర్థం చేసుకుంది. ఆమెను నా మార్గంలోకి పెట్టుకోడానికి రెండు రోజులు మాత్రం పట్టింది.

ఇద్దరికీ ఒప్పందమే—

కానీ ఎలా? ఆమె కళ్ళతోనే అడిగింది. ఆ కళ్ళను చూస్తుంటే, ఆమెను చూస్తుంటే, ఆమె శరీర సౌష్ఠవాన్ని చూస్తుంటే నాలో కోరిక మెలికలు తిరిగి బుసకొడుతోంది.

ఎలాగో ఆమెకు వివరించి చెప్పాను.

ఓకే—అని నేనంటే.




ఒకే—అనిపించే నవ్వింది.

ఆ రాత్రి వెన్నెల ఏడ మమ్మల్నిద్దర్నీ వెంటాడింది.

మర్నాడు నాగరాజు 'జూ' చూడ్డానికి వెడతా నన్నాడు. (వాడే శివు — వాడు మృగాల్ని చూడ్డానికి వెడతాట్ట).


వాడికి సలహాలన్నీ చెప్పాను.

"నాకు తల పోటుగా వుంది. ఇంట్లో వుంటాను. నువ్వు, వదిన వెళ్ళిరండి" అంది మంజులత.

ఆమెలేకుండా వెళ్ళడం నాగరాజుకి ఇష్టంలేదు. కాని మర్నాడే వాడి ప్రయాణం. ఓ గంటలోను, రెండు గంటల్లోను చూడడం కుదరదు.

వాడు భార్యతో కల్సి వెళ్ళడానికే యించాడు. ఆఫీసులో అర్జంటు పనుందని నేను తొమ్మిది గంటలకే ఇల్లు వదిలి పోయాను.

మా ప్లాన్ ప్రకారం పదకొండున్నర గొచ్చాను.




మంజులత ఒక్కతే వుంది - ఆమె కళ్ళల్లో కోర్కె, ఆలూ ఆరాటం.ముఖంలో సిగ్గు తెరలు

మరో పావు గంటలో నా కౌగిట్లో నా అభిమాని....

ఆమె గుండెలు ఎగిసెగిసి పడుతున్నాయి— నా కోర్కెతో మగాడికుండే మోటుతనమే లేదు. అంతర్లీనంగా రాక్షసత్వం. ఆమెతో అనుభవం కాదు ముఖ్యం—తద్వారా వాళ్ళ అన్నయ్యమీద కక్ష తీర్చుకోడం...

నేను అపురూపంగా చేయించుకున్న గొలుసు కాజేశాడు. వాడు అపురూపంగా పెంచుకున్న వాడి చెల్లెలు....ఆమె శీలం....

ఆమెకు నామీదున్న అభిమానమంతా పళ్ళెంలో పెట్టి నా పక్కన ఆమె—

నాగరాజుమీద కోపమంతా కోర్కెగా మార్చి ఆమె పక్కన నేను......

ఒక్క క్షణంపాటు కాలం స్తంభించిన...

అనుభూతుల తాలూకు చదువుకో ఓనమాలు దిద్దుకుంటున్న ఆమెలో కోర్కె, సిగ్గు పోటీ తున్నాయి

మరో నిమిషంలో ఆమెలో ఒక్కటై పోవాలన్న తలంపు .... .... కాని మరు క్షణంలో నా ఆలోచనలో ఏదో మార్పు....

మంచికి, చెడుకి, రాత్రికి, పగలుకి, పాపానికి పుణ్యానికి తేడా తెలియజేసే రచయిత నయ్యాండీ ...

కక్ష కోసం ఓ చీకటి పని -

తప్పు చెయ్యని ఆమెకి శిక్ష -

నా మనసులో వెలుగులాంటి ఆలోచన.

నేను మంచం మీంచి లేచిపోయి రెండు క్షణాల తర్వాత రోడ్ మీదున్నాను.

ఓ ఆడపిల్లను పాడుచెయ్యలేదన్నసంతృప్తి... మరో మంచి చెయ్యబోయిన వెధవ పనికి గిల్టు....

ఆ రాత్రి పదకొండు దాకా ఊరంతా తిరిగాను... నా ఇంటికి వెళ్ళడానికి నాకే సిగ్గు. నా స్నేహితుడికి, వాడి భార్యకు ముఖం చూపించాలంటే ఏదో బాధ.

ముఖ్యంగా మంజులత - నేను విసురుగా బైటికి వెళ్ళిపోతూ ఆమెతో ఒక్క మాటైనా మాట్లాడలేదు. నేను బట్టలేసుకుంటుంటే సిగ్గుపడుతూ దుప్పటి కప్పుకుంది.

నా కేసి ఓ చూపు చూసింది.

ఆ చూపులో పరిణామాలు అర్థంకాని అమాయకత్వం, నా మీద అవహేళనా భావం ఏమున్నాయో నా కర్థం కాలేదు. తిరిగి ఆమె ముఖం చూడాలంటే సిగ్గుగా, అవమానంగా ఉంది.

రాత్రి పదకొండు గంటలకి ఇంటి కెళ్లాను.

భార్గవి తలుపు తీసింది.

"లేటయ్యిందేం అన్నయ్యా!" ఆమె మాటల్లో ఆప్యాయత.

"పనుండి వెళ్లాను." అమె ముఖంలోకి చూడటానికూడా బాధగా వుంది.

"భోంచేసారా?"

తలూపాను.

"మంజులత నిద్రపోయిందా?" ఆమె గురించే ఎందుకడిగానో భార్గవికి తెలియదు. నాకుతెలుసు.

గదిలోకి వెళ్ళి బట్టలు మార్చుకున్నాను. నిద్రరావడం లేదు. పుస్తకం చదువుతూ పడుకున్నాను.

భార్గవి వచ్చింది - అవతలి గదిలో పడుకున్న వాళ్ళిద్దరు లేస్తారేమోనన్నట్టు ఆ గదికేసి బిక్కు బిక్కుమంటూ చూసింది. కుర్చీ నా మంచానికి దగ్గరగా లాక్కుని కూర్చుంది.

నా కేమీ అర్థం కావడం లేదు.

"మీతో ఓ ముఖ్యమైన విషయం మాట్లాడాలి"

ఆమె సంశయిస్తున్నట్టుగా వుంది.

"చెప్పమ్మా -"

"ఈ విషయం మనిద్దరి మధ్యనే వుండాలి."

"అలాగే" - ఆమె ఏం చెప్తుందో నా కర్థం కావటం లేదు.

అంత వరకు గుప్పిటలో వున్న పొట్లాం బైటికి తీసింది -

నా గొలుసు.

ఆశ్చర్యపోయాను.

"ఇది మీదేనా?"

"అవును....నీచేతికెలా వచ్చింది."

ఆమె మళ్ళీ అవతలిగదిలోకి చూసింది. కంఠం తగ్గించింది.

"మా ఆయన కో జబ్బుంది. ఎవరింటికేనా వెడితే వస్తువులు కొట్టేస్తారు. పెళ్ళయిన మొదట్లోనే ఆ విషయం కనిపెట్టాను, ఎక్కడికేనావెడితే ఆయన్ను వెన్నంటి జాగ్రత్తగా చూస్తుంటాను. వయసొచ్చినా ఆయనకాజబ్బు పోలేదు.

మూడు రోజుల క్రితం నేనాయనజేబులో ఈ గొలుసు చూశాను. మీకివ్వడం కుదరలేదు."

ఆమె బాధతో అవమానంతో తలవంచుకుని కూర్చుంది.

నాకు నోటిమాటరాలేదు.

"ఈ విషయంగురించి ఆయన్ని అడక్కండి ప్లీజ్...అయన అవమానపడితేనేనుబాధ పడతాను మేంరేపు ఎలాగూ వెళ్ళిపోతున్నాం" ఆమెకళ్ళల్లో నీళ్లు.

ఆమెగదిలోకి వెళ్ళిపోయింది.

o o o o

నాగరాజు దొంగ.కాని వాడికోని చెడ్డనినీడలా వెంటాడే గార్డియన్‌లాంటి భార్యుంది. నేను మంజులత శీలాన్ని దొంగిలిద్దామనుకున్నాను,అదేజరిగితే..,

నన్నాపే గార్డియన్ ఎవరు?

నేను దొంగగా మిగిలి పోయేవాణ్ణి.... ❋